సుమనోవినోదనభాణము.

ఇది,

చిలకపాటి - వేంకటరామానుజశర్మచే,

విరచితమై,

చెన్నపట్టణము,

శ్రీనికేతన ముద్రాక్షరశాలయందు,

ముద్రింపించి

ప్రకటింపఁబడియె.

All Rights Reserved.

దీని వెల [illegible].

1902.

ASSO
౪౧౩

238

THE YOUNG MEN'S
LITERARY ASSOCIATION

EST. 1900

No. ది 56

Guntur.

VANI PRESS.

Presented
to
the Mitthana Library of
the Young Mens Literary Associat
by
Mr. K. Kotilingam
High Court Vakil
Guntur

STUDENTS LIBRARY

893

శ్రీరస్తు.

ప్రకటన.

అయ్యా! గొప్పజమీందారులచే శ్లాఘింపఁబడిన గ్రంథము. నూతనముగ ముద్రితము. సుమనోవినోదనమను పేరుగలది. దీనివెల 8 - అణాలు. పోష్టేజి 1-అణా. ఇది రూపకప్రక్రియానుసారమై శ్లోకములు పద్యములు వచనములు గలసియుండును. శృంగారరసమునంతయు నీగ్రంథమను పెట్టెలో నణచి చమత్కారకథాకల్లోలినికంటె రసికమనోరంజకముగ రచియింపఁబడినది. ఇందు సుమశేఖరుఁడనువిలాసి నవమంజరియను శృంగారనాయకీరత్నంబును కళత్రముగ నంగీకరించినచరిత్రమును; సందర్భానుసారములయిన కళావతీ, తారావళీ, రాగమంజరీ, రతిమంజరీ, మణిమంజరు లనుశృంగారనాయకీమణులయు, కలకంఠగంధసారాదినాయకులయు, చరిత్రములను ప్రతిపాదించియుండుటచే రసికవరులహృదయమున కత్యామోద దాయకంబైయుండు. ఇది రప్పించుకొని యానందించి నాశ్రమము సఫలముచేయుదురని తమకునతను కోరుచున్నాను.

ఈ గ్రంథము చదువునంతకాల మెంతయానందకరమైయుండునో అది నే నిప్పుడు చెప్పనక్కరలేదు వి. పి. మూలముగా పంపఁబడును.

☞ ఇది రూపకగ్రంథములలో నొకటి యగుభాణముగనుక ఇందు సుమశేఖరుఁ డనుబండితవర్యుఁ డొకఁడే పాత్రము. వాఁడు ధూర్తవిటుఁడుగా నుండును. శృంగారరసము ప్రధానము. అన్యము లగురసము లంగములు. ఇతరులవచనము లాకాశభాషితములు గాఁ జెప్పఁబడును. "ఏమనియెదవు? .....అనియా!" అనువచనములలో నుండునవి యు, నాపదములు నాకాశభాషితములు. పూర్వకవిమార్గానుసారము గ లాస్యాంగములు యథాసంభవముగాఁ జెప్పఁబడియుండును. రూపకగ్రంథము లిప్పుడు ప్రవేశాదిపరీక్షలకుఁ బఠనీయగ్రంథములుగ నిర్ణయింపఁబడుచున్నవి గనుక వానియందు బాలురకు అనాయాసప్రవేశము గల్గుట కిది యొకగొప్పసాధన మై యుండు. పాలే మందుగానుపయోగింపఁబడినచో నె ట్లుండునో యట్లే యీగ్రంథము చదువుట కుపక్రమింపఁబడు నేని రసాస్వాద్యత మిగుల నొసఁగుచుఁ బలుమాఱు వారిచేతఁ జదివింపక మానదు. బహుమృదుమధురశైలి గా నుండును. ఇది మిగులదళసరపు గ్లేజుకాగితములయందు మంచియక్షరములతో ముద్రింపఁబడియుండు.

ఇట్లు,

☞ చి॥ వేం॥ రామానుజశర్మ,

నెం. 34, వెంకట్రామయ్యవీధి, మద్రాసు.

శ్రీరస్తు.

శ్రీరాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

సుమనోవినోదనభాణము.

నాందీపద్యము.

శా॥ శ్రీరాధారమణీఘనస్తనయుగాశ్లేషాతిసంక్రాంతకా
శ్మీరార్ద్రోరముఁ గాంచి నీళ యలుగన్ శ్రీకౌస్తుభానూనభా
వారాపాటలరేఖ వర్వె నని యవ్వామాక్షికిం జెప్పి త
త్స్మేరాంకూరకృతార్థతాప్తిఁ గనులక్ష్మీజానికి న్మ్రొక్కెదన్॥

(నాంద్యంతంబున సూత్రధారుండు రంగస్థలంబునకు వచ్చి కలయం గనుంగొని॥ మహోల్లాసంబుతో)

ఇప్పు డీకైరవణీప్రాంతంబున సకలసుర నికర మకుట తట ఘటిత మణి మరీచి మంజరీ పింజరిత చరణ కమల యుగళ మంజులతర శింజాన కులిశఖరమండల మంజీరుండును, హరిణనయనామణి రుక్మిణీ స్మేరముఖకమల విలోక నామందతరానంద కందళిత హృదయుండును, వికచ కమల కుముద కహ్లార నికర నిరర్గళ నిర్గళన్మధుర మధుధారాసార సమాస్వాదన మదవదిందిందిర సందోహ నిస్వన స్వనిత సకలదిఙ్ముఖ కైరవణీకమలినీ తీర నివాస రసికుండును, కృపావారిధియు నగుపార్థసారథిచైత్రయాత్ర సంప్రవృత్తం బగుటం జేసి

ఇయ్యెడ.

గీ॥ అనఘరతితంత్రదేశికు లైన మనోజ
నిగమశిఖరావళీప్రోక్తనిఖిలతత్త్వ
వావదూకతఁ జెలఁగెడువైదుషీవి
శేషభూషణు లీసభఁ జేరి రిపుడు.

ఈయార్యమిశ్రులమానసంబునకుఁ బరితోషంబుఁ గల్పించుట శైలూషుండ నగునాకుం గర్తవ్యంబు.

(నేపథ్యంబునకుమరలిచూచి)
నటీ, రమ్ము రంగస్థలంబునకు !
(నటిప్రవేశించి)
ఆర్యమిశ్రా యీచేరియుండుసభాసదుల నేరూపకంబుఁ బ్రయోగించితిమేని పరితోషమొందింపం గలవారము.
(సూ) నటీ వినుము.

కం॥ గోపాలకృష్ణునకు నత
భూపతికులమౌళికలితభూరిమణివిభా
దీపాంకురనీరాజిత
తాపత్రయదళనచణపదద్వితయునకున్.

సమర్పితంబుగఁ జిలకపాటి వేంకటరామానుజశర్మవిరచితం బయినసుమనోవినోదనం బనుభాణంబు యిప్పుడు ప్రయోగార్హంబు.
(నటి శ్లాఘించుచు)
ఔనౌను.

గీ॥ రసము శృంగార మీసభ రసికవరులు
సేరి యున్నారు మనము సుశిక్షితులము
కాలము వసంత మాకవిజాలవరుని
వాక్యములు పేశలము లన్ని వరుసఁ గూడె.

(సూ) అట్లైన సంగీతకంబున కుపక్రమింపుము.
(నటి)

కం॥ పల్లవలసమానములై
సల్లలితామోదపర్వసంయుక్తములై
యుల్లసిలుచున్న విప్పుడు
మల్లెలు గణికాగణములు మధుసంపదచేన్.

(సూ) నటీ, భవద్గీతార్థంబు సదృష్టాంతంబయి వెలయుటంజేసి నామనంబునకు ఘనంబుగ నానందంబుఁ గల్పించుచున్నయది. అదె కనుంగొనుము.
(నటి॥ నేపథ్యంబువలనికిం జూచి॥సవైచిత్ర్యంబుగ) ఆర్యా, యియ్యెడ.

కం॥ కర మెఱుపు మీఱుకన్గవ
సురుచిరకుచకలశచిహ్నశుభవక్షము శ్రీ
కరముఖకమలవికస్వర
వరకాంతి యుఁ గల్గి పొలుచువైశికుఁ డెవఁడో.

కం॥ నిళకూబరుఁ డన మరుఁ డన
నళినారి యనం గఁ జెల్లు నర్మిలి వీనిన్
పొలయల్కఁ గొన్న కాంతను
ఛలమున వీఁ డనునయించుజాడం దోఁచెన్.

(సూ) సుమశేఖరుండు కళావతికిం బ్రణయకోపంబు మాన్పుచున్నవాఁడు. మన మనంతరకరణీయంబునకు సజ్జుల మయ్యెదము.

అనుచు నిష్క్రాంతులైరి.

ప్ర స్తా వ న.

(సుమశేఖరుండు ప్రవిష్టుండై॥ మందహాసంబుతో॥ అనునయించుచు) ఓకళావతీ,

చం॥ పలుక వదేల పూవిలుతుబంటుహుమాయికి నీర్ష్య యొచ్చి ని
స్తులరుషఁ బైకిఁ దూఁకు నని తోయజనేత్ర భయంబుఁ జెందెదో
యలజగదేకవీరుఁ డగునంబుజసాయకుబల్సిడెంబు లో
నలుగు నటం చొకో హృదయహారిణి చూడవు బెళ్కుచూపులన్.

ఓమోహనాంగీ, యేమనియెదవు?

బూటకపుమాటలమూట యగునీతో నా కేమిపని యనియా!

(ఆత్మగతంబున)

గతదినాంతంబునందు నాచేసినబాసలు మానసంబున నుంచుకొన్ని యిట్లు నన్నధిక్షేపించుచున్నయది. దీని వేఁడుకోలున కిందు నిలిచి జంపు చేసితి నేని యుద్దిష్టకార్యంబు చెడు. చతురవచనంబుల నీయంగనామణిసమ్మతి వడసి చనియెద.

(ప్రకాశముగ). ఓముద్దులగుమ్మా,

గీ॥ నిన్న నే రాఁగ వాకిట నిలిచి యుండి
గబ్బిచనుగుబ్బ లుబ్బంగఁ గౌఁగిలించి
మోవిపానక మిచ్చి సంమోద మొదవ
గారవించితి వంబుజగంధి నన్ను.

మఱియును

ఉ॥ శయ్యకుఁ జేర్చి చిత్రరతిచాతురి నన్నుఁ గరంచి మారుబ
ల్కయ్యమునం జయంబుఁ గొని కంటివి నావలన న్బహూకృతుల్
తొయ్యలి యెప్డు నేర్చితివి దుర్ఘట మీవలకారిబాగు ని
న్నొయ్యనయావనాగమము నొందుచునుండఁగఁ దొల్లిసూచితిన్.

మగువరో, యేల ముసిముసినగవులు నవ్వెదవు ?

“ మీనకిశోరంబున కీఁద నేర్చకొనవలయునే” యని నామాట కుత్తరం బొసంగిన దానవైతివో !

ఏమనియెదవు ?

ఓచతురుఁడా, నావంటిగోలల నిట్లు హేళనంబు సేయంజనునే ? ఇంక నీమాటలు మానుకొనుము. అదె వచ్చుచున్నవాఁడు కలకంఠుండు. నా కితండు ధనప్రదాత యగు పతి అనియా!

ఓసరసశిఖామణీ కలకంఠ,

కం॥ జృంభ ద్యౌవనదర్పను
గుంభకుచన్ గుటిలకేశిఁ గోమలబాహన్
సంభోగలాలనీయను
రంభోరువుఁ బాయ నగునె రాతిరివేళన్.

ఏమనియెదవు ?

నాయగ్రజన్ముండు వాణిజ్యంబునకు ద్వీపాంతరగతుఁ డైనవాఁడు మరలి వచ్చె నని గృహదాసిముఖంబుగ నెఱింగి చాయావిటుం డపరశిఖరిశిఖర మలంకరింపఁ దద్దర్శనార్థం బఱిగి తీదాజ్ఞానువర్తినై యీరేయి యింటం దడసితి ననియా!

ఇందు కేమందును! అనన్యపరతంత్రులు రతితంత్రనిష్ణాతులు నగువారలకుఁగాక యితరులకు నీసుఖంబులు దుర్లభంబులు.

క॥ తారుణ్యదర్పదుర్భర
వారాంబుజపాణిదత్తవర్ణితసుఖముల్
దూరీకృతాంతరాయత
నారయుచు న్వేచి యుండ నగు రసికులకున్.

అది యట్లుండనిమ్ము నీవు సరసవతంసుండవగుటకు.

ఉ॥ సిగ్గులు దేరుచూపులను జెప్పఁగఁ జొప్పడనట్టికోర్కులం
దగ్గని ప్రేమబంధములఁ దచ్చనలన్ బిగికౌఁగిలింతలన్
సగ్గని చిత్రబంధరతిసౌఖ్యముల న్మది సొక్కఁ జేయునీ
దిగ్గజగామినిం గలసి దేవ మనోభవు ధన్యుఁ జేయవే?

ఏమనియెదవు?

సర్వంబు భవదనుగ్రహంబునం గాదె సమకూరినయది యనియా!

అఘటితఘటనాపటీయసుం డగుమకరధ్వజుం డనుగ్రహింపఁ బడయరానిది యుం గలదే? ఈ యసంపూర్ణతారుణ్య యగులీలావతియెడం బ్రవర్తింప నగువిధంబుఁ దెల్పె దను వినుము.

సీ స ము.

తాఁకినఁ గందు నీతన్వితనూలత వలపుతోఁ గౌఁగిళ్ల నలుప రాదు.
మీటిన విచ్చు నీ బోటికుచంబులు గట్టిగాఁ గరములఁ బట్టరాదు.
అంటిన మలిన మా నంగనచెక్కులుల్పలుమాఱు ముద్దులఁగలఁపరాదు.
నొక్కినసమ్మృతంబునొగులునన్నోవిపైఁదెంపునఁబలునొక్కులుంపరాదు.
యౌవనమునిండినన బోడిపూవులికి
దొరకటారితెఱంగునఁదోఁచుదనుకఁ
గుసుమసుకుమారదేహనుగూడిగాఢ
రతులగానిలఁజేయంగరాదువినుము.

ఓ రసికవతంసమా యేమంటివి?

భవదీయం బగునానతి నౌదల ధరించినాఁడ ననియా!

ఓకలావతీ, స్మితసుధామధురంబు లగుగ్రేగంటిచూపులం జూచి యొకభావంబు గాన్పించెదవు! "ఇట్టియప్టి మందాక్రాంత యగునేని సమగ్రంబుగ రసం బొసంగునే? ఇది నీకుం దెలియనిదే?" అనియొకదా నీభావంబు! భళిరా కలకంఠ,

మత్తభ్రమరనిపాతంబునం జేసి మంజరి యించుకేనియు భంగంబు నొందదు. బాలయుఁ దన్వియు మృదుతనువని సందియంబునొందకుము. ఏఁ బోయివత్తు. కామమంజరిసుత యగునవమంజరికిం జరుగునూతనరంగాధిరోహణమహోత్సవంబు సంభావింప నేగెదను. మీరలు నయ్యెడకు రండు. సుఖంబున నుండుఁడు.

(అని॥ కొన్ని పదంబులుసని॥ స్పర్శసుఖంబభినయించి.)

కం॥ పురుషాయితాంతవిశ్లథ
వరతనుకచభారగళితవాసంతిరజ
స్సురభిప్రభాతమరుదం
కురములువీఁచెడిని సరసకులములు మెచ్చన్.

(పశ్చిమదిశ నవలోకించి)

భళిరా యీసమయంబు నిస్తులామోదంబుఁ గలిగించుచున్నయది.

కం॥ ఆమీలత్తారక నీ
శ్యామను వ్యాకులితతిమిరసముదయచికురన్
వేమఱు గూడినయలసట
నీమిహికాకరుఁడు వారుణీష్టుం డయ్యెన్.

మఱియును.

ఉ॥ జారిణు లెల్లఁ బల్లవులసంగతిఁ బాసి లతానికుంజసం
చారము మాని రేపకడఁ జప్పుడు సేయక యిండ్ల కేగి యిం
పారఁగ నాత్మభర్తృశయనాంతికభూమికిఁ బో మెలంగుచు
న్నా రదె వారివైఖరి గనంబడె సోరణగండ్లసందులన్.

అదియునుంగాక.

నీసంభ్రమంబునం జనుసుభ్రువులు; సుందరమందిరోపవననీరంధ్రలతానికుఁపుంజంబులం దమతమయుపపతులకుం జెప్పి యంపినసంకేతస్థలంబులకుం జని యుండి వారలం గారవించి; రతులం దేలించి; మృగాంకుండు చరమగిరిసానువున విశ్రమింపం దమ యిండ్లకుం జనం బయనం బయి; పురుషాయితకేళీపర్యాకులం బయిన కేశకలాపం బొందుకరం

బునం జక్కనొత్తుకొనుచుం; జిన్నికొనగోటినొక్కులం జిక్కికొన్నయలకంబుల సన్నని సీత్కారంబుల విడఁదీయుచు; మెల్లమెల్లనం దగ్గఱునిగ్గుపలుకం గాంచీదామవిధృతం బయి నితంబబింబమాత్రసంక్రాంతంబు గ నుండుదుకూలంబు సవరించుకొనం బోయి విలాసిజనంబు చతురత్వంబు మెఱయఁ దాత్కాలికసౌభాగ్యవిశేషవీక్షణాకాంక్షౌత్కంఠ్యంబునం జేసి తదపనయంబుఁ గావింపం జేయునదిలేక; తమిపెల్లునఁ గొల్లలుగఁ బర్వుప్రాణనాయకుల చూపులకు సంకోచంబు నొందుచు; వన్నెలు గుల్కుచిన్నిమొలకనవ్వులు మోముదామరలపయిం బొడసూప బంగారురంగు లీనురుటంపుఁబెందొడలు సుశ్లిష్టంబులు గావించుకొని; మదకుంభికుంభవిజృంభణసంరంభంబు విడంబించుకుచకుంభంబులం గరపల్లవంబులం గప్పుకొనుచు నవనతలై; యల్లల్లఁ జందనపల్లవశయనంబులు డిగంబోవుడు నప్పటియాయలివేణులసొంపు మానసంబుల నువ్విళ్లూర హరింప,

ఉ॥ జారిణుల న్దమి న్విభులు చయ్యనఁ గౌఁగిటఁ జేర్చి శయ్యకుం
దారిచి ముద్దువెట్టుకొని తాలిమి మాని మఱొక్కపారి యా
వీరవిచేష్టితంబునకు వేఁడికొనం గ బునారతిక్రియల్
వారనిమెప్పు లంది మగవారికి భీతిలి యిండ్ల కేగెడిన్.

(పార్శ్వంబవలోకించి)

చిత్రసారునికనిష్ఠపత్ని యగుతారావళి వసియించియుండుచంద్రశాలకు దాఁపున నుండెడిలతానికుంజంబువలన నొకవిలాసి వెడలి వచ్చుచున్నవాఁడు. ఇతం డెవఁడొకో!

(ఆలోచించి)

తెలిసికొంటిఁ దెలిసికొంటిని! చందనసారునికుమారుఁడు గంధసారుండు!

ఇతఁడీతారావళి క్రొత్తకోటరికంబున కేగుదెంచినది మొదలు చతురతరచేటీనికరంబుచేఁ దనయనురాగంబుఁ దెలియపఱుచుచుండియు నాతరుణీశిరోమణి సమ్మతింజూపకయ యుండె; గంధసారుండు ప్రౌఢిబ్రాతివేశిని యగునిపుణికం బంపినం దత్ప్రియత్వంబున నుపపతిభోగదృఢతరరక్తింగాంచియు శ్వశ్రూశ్వశురజనంబుల కోడి యనురాగంబుఁ బ్రకటింపం జాలక యూరకుండె; బరివ్రాజికావేషధారిణి యయి సమయోచితకథాలాపంబులు సేయుచు నేకతంబునం దనకుఁగా మదనునిచేతఁ దనదయితుం డనుభవించువిరహవేదనల నాలకించి మించినయనురాగంబున నానిపుణికచేత నొకపత్రిక వ్రాసియంపె. అందు.

ఉ॥ ఏలినసామి నీకరము లెప్పుడు కన్నుల నొత్తుకొందునో
బాళిని నెప్డు పైకొనుచుఁ బల్మఱు వాతెఱ వింద్రొనర్తునో

లీల నురంబు నెక్కి మగలీలల నెప్పుడు గానిపింతునో
చాల వలంతి నంచుఁ దగుసన్నుతు లెప్పుడు వేడ్కఁ గాంతునో॥

అని లిఖితంబు గనంబడియె. అంతదనుక నెఱుంగుదు. అనంతరం బేమయ్యెనో యవగతంబు గాదు. ఆతనిప్రయత్నంబు సఫలం బయ్యె నని తోఁచెడిని. ఈసరసుండును సమీపించుచున్నవాఁడు. ఇది యారయనగు.

(అని నిలువంబడి)

ఈవిలాసి సంకేతగృహంబు వెడలి నన్నుం గాంచి జంకుచుఁ జీఁకటులు వీడక యుండుతమాలపాదపంబులమాటున కేగుచున్నవాఁడు.

కం॥ పరకాంతఁ గూడువానికి
నరమర లెడబాయకుండు నాత్మలయందున్
సరసఁ దృణంబు చలించిన
నరగలిచేఁ దనువు ఝల్లు మను వారలకున్.

ఓగంధసార, నే సుమశేఖరుండను. ఇటురమ్ము.

(ఆత్మగతంబున)

నావచనంబు విని విగతశంకుండై ప్రీత్యుత్ఫుల్లంబు లయినలోచనపద్మంబులం బ్రణయంబుఁజూపుచు నిదె వచ్చుచున్నవాఁడు.

(ప్రకాశముగ)

ఓ చెలికాఁడా, ఈతారావళిమందిరోద్యానలతానికుంజంబునుండి వెడలి వచ్చుట యు, నీయంగంబులు కుసుమరజోధూసరితంబు లయియుండుట యు, నానారీశిరోమణి నిన్ననుగ్రహించె నని చెప్పుచున్నవి. ఈదుష్కరకార్యం బెట్లు సమకూరెనో తెల్పుము.

ఏమనియెదవు?

సుమశేఖరా, నిపుణికాముఖంబుగఁ దారావళి తనమనోరథంబు నెఱింగించుట నీకవగతంబకదా? అంతం గొన్నిదినంబులు తన్మందిరనికటరథ్యాపర్యటనంబ పనిగా వేఁచి యుండ నే తత్పురాంతరవాసి యగుధనపాలనామధేయుండు పురుషసంతతి వడయని వాఁడు సంసారవిరక్తుం డై యాత్మీయధనసంచయంబులు తనదౌహిత్రుండగుతారావళీపతికిం బంపుట యు నవి నిన్న యాతని కందుటం జేసి యపరిమితామోదంబునం జెలంగుచుం జిత్రసారుండు వానిని బదిలంబుసేయుట య పనిగా నుండ గురుజనంబులు నాతనికిం దోడ్పడుచుండుట యుం గని తారావళి తనపతి శయనంబున నేకాకిని యై కొంతతడవు

పఱుండి ప్రాణసఖి యగుతరళిక యనుదాని నందుం బఱుండం బెట్టి తనైన పథ్యంబుఁ దాల్చి యానికుంజంబున కేగుదెంచి నిపుణికాముఖంబుగ నాకావృత్తాంతం బెఱింగించిన నిటునటుం దిరుగుచు నియ్యెడ న వేఁచియుండు నే నానికుంజంబునకుం జనం దదంతరకల్పిత పుష్పశయ్యకుం దార్చి యాయన్నులతలమిన్న;

ఉ॥ పైఁబడి కౌఁగిలించికొని బాళిఁ జుటుక్కున మోవి నొక్కుచున్
లోఁబడఁ జేసికొంచు రతిలోలత ట్రొమ్మున కెక్కి ముద్దుగొం
చాబలభిన్నణీంద్రకచ యప్పుడ నీవి తనంత జారఁగాఁ
దాఁ బురుషాయితక్రియకుఁ దార్కొనె మోహము మేర మీఱఁగన్.

మిత్రమా, యా వేడుక లెల్ల వర్ణింపుచు నియ్యెడఁ దడసితి నేని చిత్రసాయనిబాని సలు సంశయింతురు. అనియా! భళిర,

చం॥ తమి సకలాంగకంబులను దాపకయబ్బఁగఁ జేసి పైపయిన్
సుమశరసంగరాంతరవిసూచితచిత్రవిలాసవైఖరీ
క్రమమునకుం గరంగుచును గాటపురక్తిఁ గవుంగలించుచున్
రమణులఁ దక్కఁ జేసికొనురంతులు జారిణికే తగున్భువిన్.

ఓరి గంధసార, వేగిరంబ యిచ్చోటు వాసి పొమ్ము.
(అనికొన్నిపదంబులతేగి॥ పూర్వదిశాభిముఖుండై)
ఔరా ఈకమలినీకాముకుని సరసజనాచరణసరణివైదగ్ధ్యం బేమనివర్ణింతు.

గీ॥ కమలకోరకకుచకుంభకలిత యైన
కమలినిని గాఢరాగుఁడై కరము సాచి
కౌఁగిలింప నహర్పతి గళితమయ్యె
హిమదుకూలంబు ముడివీడి యింపు లొలుక.

(అని భక్తిప్రశ్రయంబులతో నంజలిబంధంబుఁ గావించుకొని)

శ్లో॥ + నమస్త్రయ్యంతవేద్యాయ తమోనాశనహేతవే ।
భానవే భవకూపారశీఘ్రసంతారసేతవే ॥

+ ఉపనిషత్తులందుఁ బ్రతిపాదింపఁబడి తమోవినాశంబునకు హేతువయి సంసారమనుసముద్రమును వేగిరంబ దాఁటుటకు సేతువయియొప్పు సూర్యునికి నమస్కారించెదను.

(అని నమస్కరించి నగరంబుఁ గలయం బరికించి)

ఈపురవరంబు;

ఉ॥ మెప్పులు గుల్కుచున్నతపుమేడలపై విహరించునందపుం
గప్పురగంధులం గనుచుఁ గామశరాహతి స్రుక్కుపాంథులుం
విప్పగురాజవీథులను వేడుకకాండ్రను గూడి ప్రీతిమై
నెప్పుడు సంచరించువెలయింతులు గల్గి కరంబు వొల్చెడిన్.

(నేపథ్యంబునఁ దూర్యధ్వనులు వినంబడుటయు॥ ఆలకించి॥ మరలిచూచి॥ మోదం బభినయించి) ఈసమీపరథ్యయందు;

సీ స ము.

మహితవీణావేణుసహితశంఖధ్వని కలితతూర్యధ్వానగతులు వెలయ
రత్నకంకణగణరావముల్ చెలఁగఁగా వేశ్యలువీవనల్ విసరుచుండ
ముక్తాతపత్రసమూహముల్ నీరంధ్రముగఁబూనికొందఱుముందు నడువ
భక్తితోద్విజవరుల్ పట్టులు గాఁదీరి వేదముల్ చదువుచు వెంబడింప
బంధురాభరణోజ్జ్వలభద్రదంతి। పూతకుంభద్వయంబుపై పూర్ణకుంభ
వరమునిడుకొని విష్ణుమందిరమునకును।బోవుచున్నారుభక్తితోఁబురజన
ములు.

వీరు భగవంతునికి మజ్జనతీర్థంబుఁగొని ప్రభాతసేవకై తదాలయంబునకుఁ జనుచున్న వారు. (ముందుకు నిక్కిచూచి) కష్టము కష్టము

గీ॥ ముసలివెలచేడియ యొకర్తు మొనసి యొకని
వాకిటికి ద్రొబ్బి కదిసి చీవాట్లు వెట్టి
కర మొడిం జొన్పి తిగిచి చీకాకుపఱిచి
తిట్టుచున్నది యే మందు దీనిఁగొవ్వు.

ఈతండు గొప్పయింటివాఁడు మానంబునకు స్రగ్గుచు నేమి యు సేయలేకయున్న వాఁడు. సమీపంబునకుం జని యితనిపరితాపంబుఁ బాపనగు,

(అని కొన్నియడుగు లరిగి) ఓసీ.

కం॥ విటహృదయజలజకౌముది। కటుతరదుర్వాక్కు నిమ్నగాగ్రావమయు
త్కటలోభగుణశరణ్యము। విటు నవమానింపఁ జను నె వేశ్యామాతా.

ఓబుద్ధిమతికా, యేల యిట్టిబెట్టిదంపుఁ జెయ్వుల కొడిగట్టితివి. ఏమనియెదవు ? ఓసుమశేఖరుఁడా వినుము. నీవు ననేకవేశ్యారత్నంబులతో మెలంగుచున్నవాఁడ వేగదా? ఈదౌర్భాగ్యచక్రవర్తి నామమారికకుం గన్నెఱికము వెట్టి యదిదొట్టి మా కొకగ్రుడ్డిగవ్వ యైననివ్వక చోళరాజునకుం దగులుకొన్న బ్రహ్మహత్యవిధంబున నేవేళల దానివెఱుంగువట్టుకొని మెలంగుచుండు. ఈమానహీనుం డింటనుండుటం జేసి ధనవంతు లగునంటుకాండ్రు నాకూఁతుం దలయెత్తియైనఁ జూడరు. అదియునుం గాక యీదుర్విధేయుం డగువైధేయుండు ఈవిధిం జరియించెడునంటుకాండ్ర నన్నలం దమ్ములఁ దండ్రులఁ దల్లుల మోసపుచ్చి ధనంబుచూఱగొని వారాంగనామణుల విలుచుకొని వారలకు గర్భదాసులై మెలంగెడివారలం గానఁడా? వారలసరసనైన మెలంగఁడా? తనసతీతిలకంబును రతిపతిసుఖగతులెఱుంగనిదాని నొక్కదినంబున ననురక్తుండునుంబోలె మదనతంత్రంబునకుం గడఁగించి రతాంతంబున నలసి నిదురఁ గూరినయాగృహిణిసకలాభరణంబులు దొంగిలించి తెచ్చి రంగమంజరి కొసంగి రతిరమణునిం గృతార్థుం జేయుగుణమిత్రుం డనురసికవతంసుం డీకృపణవతంసునిచెవి కెక్కండు కాఁబోలు? అదియునుంగాక యంబికాలయంబున నర్చన సేయుచున్నసిద్ధభట్టారకుండు నాజగన్మాత కుండెడునాభరణంబుల నెల్లవాని రత్నప్రత్నఖచితంబులగువానిం దొంగిలికొని తెచ్చి వసంతసేన కర్పింపఁడే? మఱియు నాచార్యుఁడని శిష్యవర్గంబులు తండ్రికిఁ జేయించి యిచ్చినసౌవర్ణవిష్ణువిగ్రహంబు నిచ్చి రంగదేశికుండు మాధవసేనతోనదను గనియుండి మదనకదనంబున సుఖియింపఁడే? అదియట్లుండనిమ్ము. మదనుని ములికియనం దగుతనచిలుకలకొలికిని సుందరాంగి యనునన్వర్థనామంబు గలదాని నితరులకుం గూర్చి యందువలనం గడించినధనంబులు రతిసేనకు సమర్పించి దానికి గృహదాసుండుగ మెలంగఁడే రాగసేనుండు? వేయేల! తొల్లిమాధవమిత్రుండు మలయవతి కందియలు సేయం దలపెట్టి తదర్థంబు తల్లికంఠంబున నుండునవరత్నహారంబు నింటం జనకాదులులేనితఱి వేచి పటుతరపరాక్రమంబున భయపెట్టి యపహరింపఁడే! మత్తగజంబులపోల్కి వారాంగనల యిండ్లఁ జొచ్చి మార్జారంబులక్రియ వెలువడని వారెవ్వరు? ఈగుణహీనుండు మమ్ము వేధించుచున్నవాఁడు. రావలదనిచెప్పినను రాకమానఁడు. కనకంబివ్వక కనకమంజరిం గలయుటకు గంతునికైనం దరం బగునే? మదనవేదన కోర్వఁజాలండేని ధనంబు లేక యిటు మరలుటకంటె దండియై పోవుట మేలు. విడిముడిఁ గడించుకొని తెచ్చునందాఁక నీతనికిం గనకమంజరి కన్న తల్లియ. ఇదె యెల్లవారలు విన నొట్టువెట్టితిని. అనియా!

ఓకామసేనుఁడా, నీజనకుండు సత్పాత్రంబులకు నైన నొసంగక గడించినధనం బంతయు నేమయ్యె?

ఏమనియెదవు? ఆ దంతయు నీపల్లవాధర కర్పించి యొకవత్సరంబునకుం గళత్రప త్రం బందితిని. ఆఱు నెలలయ్యె. జరిగినరేయి నేను నుగనకమంజరి యు "నే నోడితి నేని మిగిలి యున్నయాఱు నెలలు సెల్లునట్లును అది యోటమి వడె నేని మఱి యం నాఱు నెలలదనుక నాకుం గళత్రభావంబుం గైకొనునట్లును" పందెం బిడికొని జూదం బాడితిమి. ఒకకపటోపాయంబున న న్నీమగువ జయించె. ఇం దొకసమాధానము సేయుము. అనియా!

కం॥ తమచేతికి ధన మబ్బినఁ
క్రమ మెల్ల ను మాని వేశ్యకాంతలు భువిలో
రమణుల నేవగ నైన ను
విమనస్కత నింటినుండి వెలుచుట తిరమే.

అయిన ను యథామతి బరిష్కరించెదను. నీవు జూదంబున నధర్మవిజితుండవు గాని ధర్మవిజితుండవు గావు. అధర్మవిజితు లగుపాండవులు సంగరంబున జయం బంది రాజ్యంబును లోఁగొన్నచందంబున మదనసంగరంబున నీకనకమంజరిం జయించి దీనియను పమభోగసామ్రాజ్యంబు నొందుము. ఓకనకమంజరీ, నావచనంబునకు సమ్మతింపుము. ఏఁ బోయివత్తును.

(అని కొన్నియడుగు లరిగి)

ఈదినముఁగదా నాజన్మంబు సఫలం బయ్యె.

కం॥ గరుడారూఢుం డయి తనుఁ
బరమైకాంతు లగుజనులు భక్తి భజింపన్
సురుచిరతేజముతో శ్రీ
సరసుఁడు వేంచేసెఁ బార్థసారథి వీధిన్.

ఈదేవదేవునికి నమస్కరించి కృతార్థుండ నయ్యెద. (అంజలిఁ గావించుకొని.)

గీ॥ గోపికాజననవయౌవనోపభోగ
చతురునకు భక్తచాతకజలదమునకు
రాధికాకుచకాశ్మీరరంజితునకు
వందనము సేయుదును రమావల్లభునకు.

జారానాథ క్తికి మెచ్చి యాభ క్తశరణ్యుండు స్వోపభుక్తంబు లగుకుసుమమాలి కలును, కాశ్మీరపంకసంకలితం బగుమలయజరసంబు ను, సుగంధపటవాసంబు, నొసంగు చున్న వాఁడు.

(నాట్యంబుననందుకొని॥ పార్శ్వ౦ బవలోకించి.)

ఓసి రాగమంజరీ, రసికజనమానసనిరంతరసంపాదితనిరతిశయామోదభాసురం బగు నీయభినవతారుణ్యవిలాసంబునకు నబ్బినఫలంబు నిరంతరాయం బై యున్న దే? ఏమనియెదవు?

కం॥ అభినవకాంతాసౌరత
విభవానందానుభూతివీప్సాలీలల్
విభుని నలయింపఁ గా నా
యభినవతారుణ్య మెట్టు లభినుతి కెక్కున్

అనియా!
ఓరాగమంజరీ, జరిగినవృత్తం బేమి?
ఏమంటివి? నీప్రియమిత్రుం డదె యే తెంచుచున్న వాఁ డడుగు మనియా!
ఓచెలికాఁడా, శృంగారవర్ధనుఁడా,

గీ॥ కలికి క్రొన్నవ హల్లకకాంతిఁ జెందె
నధరబింబంబు నదరెడు నజ్జగంధి
కడరుచున్నవి నిట్టూర్పు లంతకంత
కేమి కారణ మిందుకు నెలమిఁ జెపుమా.

ఓమిత్రరత్నమా, నా కుత్తరం బొసంగక యంకురితమందహాససుందరముఖారవిందుండ వై రాగమంజరిమొగంబుఁగాంచి యవనతశిరస్కుండ వయ్యెద విదియేల?

రాగమంజరీ, యే మనియెదవు?
చేసినసేతలు సెప్పక తీరునే యనియా!

తొల్లి నీనవార్తవమహోత్సవంబుఁ జూడ నేతెంచినయాతనిం గాంచి; రాగంబు మించి; యాత్మీయనూతనసమాగమసుఖంబు నడిగినధనం బిచ్చి విలుచుకొన వచ్చియుండిన గంధసారునిం దిరస్కరించి; యంతకుం గలహించినకన్నతల్లిని విడనాడి; తదీయంబు లగు

ధనంబులు పంచుకొని; యీతని నుంచుకొని యుండెదవుగదా? అట్టివానిపయి రోసగించు కొన నగునే ? ఓర్చుకొనుము.

ఏమనియెదవు ?

ఈశఠుండు చేసినపనులు మనం బెరియించుచున్నయవి. ఎట్లు సహించుకొందును?

క॥ మాటలఁ దియ్యందనము ను
బోఁటుల వంచించి దొంగపోకలఁ జనుటల్
చాటు గ నేర్చెను విప్రియ
పాటవ మే మందు నితనిపా లై వెలసెన్.

ఈముగ్ధుండు నాసరసకుం జేరినప్పుడు.

సీ స ము.

తమిహెచ్చి శయ్యకుఁదార్చి ముద్దిడుకొన్నఁ బైనేత లెఱుఁగక భ్రమసి చూచు
జెక్కులి కొనగోట నొక్కి చక్కని సామి యనిన నవ్వనుగాని యనువెఱుంగఁ
డధరంబు మొనపంట నంట నొక్కిన నోర్వఁజాలక సీత్కృతుల్ సలుపు మఱియు
మది మెచ్చి కౌఁగిట మన్నించు తఱిగబ్బిగుబ్బపోటులకోర్చి కూడలేఁడు
బంధభేదంబులను మదిఁ బట్టలేఁడు
రతులఁ చా సొక్కి సొక్కించు గతు లెఱుంగ
డతిమనోహరరూపసమాగ్ధ్యము లె మోహ
మొదవఁ జేయం గ నా యొద్ద నుండె నితఁడు.

అప్పుడు.

గీ॥ మోహనం బగురూపంబు ముగ్ధత యు ను
సరసత యు మాత్ర మే గాక చతురత యు ను
మదనతంత్రాంతరవినోదమహిమ లేవు
చెలువునికి నే న నేర్పితి వలయుపనులు.

గీ॥ చతురుఁ డౌ నని నేర్పినకతలు నాకె
వెతలు గాఁ జేరె నిఁక నేల వేయిమాట

లతను వేదన కోర్వక యానె యిట్టి
మతకరినిఁ గూడి నేఁ దెల్పి మాలి చెడితి.

వినుము.

సీ స ము.

కాంచి నాసరసుని కౌఁగిలిఁ గోరని కాంత లే దీవీధికడకుఁ జూడ
చూచి నాకాంతునిసుందరాకారంబు వొగడనిసతి లేదు పురములోన
నితఁడు నామగఁడైనయిట్టిసౌభాగ్యంబుమదిఁ గోరుదురుపురిమగువలెల్ల
నలరాగమంజరియాత్మేశుక్రియ నుండవలదా య టందురు వారిమగల
నిట్టిగౌరవ మీవీధి నేను వడసి
చెల్లెలికిఁ దారబోసితి శీఘ్రమునన
కంటి కింపైనమగవానిఁ గాంచి యాత
డొంటి దొరకిన విడుచు నే యువిద యనుచు.

ఆతని నొక్కనిమిషం బయిన నెడబాయక యుండి విధిప్రేరణంబునఁ బ్రియసఖి యగుమదనమంజరీప్రార్థనంబునం జేసి యీరేపకడ దాని యింటికిం బోయియుంటి. అది యు యీయనర్థబీజంబున కాస్పాదం బయ్యె. అనియా !

గతజలసేతుబంధనంబున నే మగు? ఓర్చుకొనుము.

(జనాంతికంబుఁగావించుకొని).

ఓశృంగారవర్ధనా, ఈవృత్తంబు రసావహం బయి యుండ నోపు. గాన వచియింపుము. ఏ మనియెదవు ?

ఈరాగమంజరిచెలియలు రతిమంజరి బాల్యతారుణ్యంబులకు మధ్యస్థ యయి యుండునది మధురంబు లగువచనంబులను మాననీయంబు లగునంగకంబులవిలాసంబులను చూపరులహృదయంబున కత్యామోదంబు నొసంగుచుండు.

క॥ ఆకులు కాబెళు కాసో
రాకౌశల మామిటాప మాయొయ్యారం
బాకల్కితనముఁ గాంచఁగ
నాకాంత కె తగును గాక యన్యకుఁ దగు నే.

అవి యన్ని యు న ట్లుండ ననతిచిరకాలమునన.

గీ॥ చిన్నిచన్నులు గెఱకట్టి చెంత లుబ్బి
మించి బంగారుపూసలమిసిమిఁ గాంచి
పైఁటలో డాగి పొడసూపి పైకి నుబికి
విటులహృదయంబుఁ గలఁచె వివిక్తగతిని.

గీ॥ చిన్నికులుకుమిటారంపుఁజన్నుఁగవ యు
బెళుకు లీనెడునునువాలుఁదళుకుఁజూపు
లతిమనోహరరూపరేఖాతిశయము
నాడునాటికి నామది నాటి కలఁచె.

మ రి యు ను.

గీ॥ నన్నుఁ గాంచినపుడు నళినాక్షి నునులేఁత
నవ్వు దోఁప వోడమునానతోడ
మొగము వాంచికొనుచు ముగుద క్రేఁగన్నులఁ
జూచి చూచి మదిని సొక్కుచుండు.

అది యు నుం గాక యాచందనగంధి యొంటరిపాటున నన్నుం గనుంగొనినంత నాసరసవచనంబులకు సొక్కి మనోరథసంపాదితమదీయసంభోగసంభావితసకలేంద్రియసుఖాస్వాదపరవశత నేమి యుం దోఁచక యూరకుండు.

చం॥ మొగముననొక్కవింతయగుమోహనకాంతియుమేనఁబుల్కలున్
నగవు ను నానతోఁ బెనఁగి న ద్దమిఁ జూచెడుబెళ్కుచూపులున్
విగళితనీవిబంధము ను వేడుకఁ బుట్టుమిటారిసేతలున్
సగముగఁ జేయు నాహృదయసారముఁగన్నియఁగాంచినంతటన్.

ఆకులుకులాడి యనుదినంబు నగ్రజాతం జూడ నేగుదెంచుసంచున నీయుదయంబున నీరాగమంజరియింటి కేగుదెంచి వాకిట నిలిచియుండునన్నుం గాంచి నానచే నధరంబు నతిక్రమింప నేరనిమధురవచనంబులకు సూనశరుం డించుక కైదండ యివ్వం జెమటలు మెయిం గలయ మోమున లేఁతన వ్వొలయ నన్నుం జూచి భావా, నీప్రాణ

నాయకి యున్న దే? యని యడిగిన నున్నది యింటిలోనికిం బొమ్మని; యామగుడ యట్లు గావింపుడు. నేనును వెంటం జని కాకతాళీయన్యాయంబుగ చేటీజనము లేక యేకతం బై యుండుగృహాంగణంబుం గాంచి.

గీ॥ మదనవిజయలక్ష్మి మానిని యొంటి గా
వచ్చుట యును నింటివారు లేమి
నించువిలుతునకు ను మించె బోదయ యిప్డు
బాల దొరకె గోర్కి పండె ననుచు.

తలంచుకొనుచు; నేను నలుగడల నన్వేషించునాపంచాననమధ్యతో రాగమంజరి యిక్కడ కుఁ గడుద వ్వాయి యుండునే స్తకత్తెయింటికిం జనియె. మరలి రాఁ గొంతతడవు సెల్లు. ఇది మంచిరహస్యంబు మన కనిన నాయన్నులతలమిన్న యేమి యుం బలుకక సిగ్గు ను సంభ్రమంబు ను పెనంగొన నవనతవదన యై యూర కున్న నప్రతిషిద్ధ మనుమతం బనున్యాయంబున నే నానాతికేలః కేలం గీలించి.

సీ స ము.

మోము మోమునఁ జేర్చిముద్దిడుకొనికుల్కు చన్నులహారముల్పక్క పఱచి
కల్కి చెక్కిలి నొక్కి కలకంఠిగళమున గదం బలంది తైకముడి వీడ్చి
కొనగోటఁగుచములమనసూరఁగానొక్కి కపురంపుబాగాలు కానుకిచ్చి
యధరంబుమొనపంటనలఁతి గానొక్కుచుగౌరవం కపలుకులఁగొసరికొసరి
నూతనసమాగమమున సంజాత మయిన
వ్రీడ యలయింప రతికి నే వేఁడుట యు ను
మొలకనవ్వులు గుల్క నెమ్మోముఁ ద్రిప్పి
వలదు వల దని మెల్లన వసత వల్కె.

రసికవతంసమా, ఏమని చెప్పుదు! నవధీరితరంభాసంభోగసౌఖ్యవిజృంభణం బా రంభోరూపరీరంభారంభసంరంభంబు. అప్పుడు.

గీ॥ అతనుతంత్రంబుఁ జదివినచతుర యయ్యు
ముగుద గావున నాన యామోహనాంగి

బిట్టులను జేయ భీతి యు మట్టుమిగుల
సంభ్రమం బందె నవరతిసంగతికిని.

అంత.

గీ॥ పీడి వెన్నున వ్రేలాడువేణితోడ
శయ్య డిగి పైఁట సవరించి సరవి మైక
దోడిగి పావడకుచ్చెల ల్వడి విదిర్చి
మదనజయలక్ష్మియో యన మగువ నిలిచె.

గీ॥ నిలిచి మోహంబు తలకెక్క కులుకులాడి
మోము మోమునఁ జేర్చి న న్ముద్దుగొనుచుఁ
గాంత యాసౌఖ్య మిఁక నాకుఁ గల్గు టెపుడు
రాగమంజరి యే భాగ్యరాశి భువిని.

అని యనురాగంబునం బల్కు చుండ నంతకు ముం ద సద్దు సేయక వచ్చి తలుపు ప్రక్కం డాగి యుండి కన్నులార మాయపరాగంబుం గాంచిన యారాగమంజరి యోచి న్నిచెలియలా, యెన్నిదినంబులనుండి యె రాగమంజరిం గాంచి యుబ్బరపోవుచుంటివి. ఇంక ను మనస్సంకటంబు బాయ దే? యని యధిక్షేపించిన రతిమంజరి యు నివ్వెఱపడి కొంతతడవునకు ధైర్యంబుఁ దెచ్చుకొని యేమి యు ననక యింటికిం జనియె. ఏను ను ముడియ విడుచుచుం జిక్కికొన్న తెక్కలికానిచందంబున నేమి యు సేయ నేరక యీ కాంతామణియడుగుందమ్ములపై వ్రాలి శరణంబు వేఁడినం జాలుకుఁజూపులఁ జూచుచు నీయంగన నలుగురిలో నిది విదితంబు చేసి నీకుం జెప్పింతు నని నన్నుం దీసికొని యిదె వచ్చుచున్నది. అనియా!

తే॥ వలఁతి యై యనంగవశుఁ డయి మోహన
రూపుఁ డై విలాసరుచిరుఁ డైన
మగఁడు ప్రాణపదము మగువకుఁ; గావున
నతివ కైనకోప మనతిచిరము.

అనునయాలాపంబులం గోపంబుఁ జల్లార్చి పల్లవపాణితో సుఖం బుండుము. నేఁ బోయివత్తు.

(అని కొన్నియడుగు లరిగి॥ నేపథ్యంబున)

శ్లో॥ * జయతు మన్మథ బాహుపరాక్రమో
జయతు మాధవపార్వణచంద్రమాః
జయతు చందనభూధరమారుతో
జయతు శ్రీకరనిర్ఝరయౌవనం.

(అని వినంబడుట యు ముందుఁ గనుంగొని) ఈపూఁబోదరింట వసుమంజరి యుయ్యెలయూఁగుచుఁ బాట వాడుచున్నది. దీనితోఁ గొంతసేపు డోలావిహారంబు సేయం జను (అని కొన్నియడుగు లరిగి) ఓవసుమంజరీ, నా కభ్యుత్థానంబు సేయునెపంబున సహాసనపరిగ్రహ సౌఖ్యంబుం బరిహరింపకుము (అనినాట్యంబుచే నుపవిష్టుం డయి॥ స్పర్శసుఖం బభినయించి) ఓ వసుమంజరీ,

గీ॥ కమలకోరకకరికుంభ కనకకుంభ
జృంభితసుజాతవక్షోజశృంగయుగళ
సంక్రమారంభ సంజాతసౌఖ్యగరిమ
నేమి వర్ణింప గలవాఁడ నిందువదనా.

ఇష్టార్థంబు సమకూరె. నేఁ బోయివత్తు. (అని లేచి॥ కొన్నియడుగులు సని॥ సానురాగంబుగ॥) ఈనాగరకాంతాకదంబంబులు కఠోరం బగునాతపవేగంబునకుఁ దాళం జాలక సంభ్రమించుచు సంవ్యానచేలంబులచే నివారించుకొనుచు నేగుచున్నవారలు.

ఇందు.

తే॥ చేర లంతేసికన్నులు చెలువు గుల్కు
చెక్కుటద్దంబులు పిసాళిచిన్నినగవు
నురము వట్టనివక్షోజగిరులు గలుగు
నంబుజాక్షీకులం బాంధ్రయౌవతంబు.

మన్మథుని బాహువులందుఁ గలశౌర్యము జయంబు నొందుంగాత. తదుద్దీపకుం డగుటంజేసి చైత్రమాసపూర్ణిమాచంద్రుండును జయంబు నొంది వెలుంగుంగాత. తత్సహాయ మగుటంజేసి మలయమారుతము నిరభ్యంతరముగ వీచుచుండుంగాత. ఇందు కాలంబునమయి సిరులు వెలయించుపరిపూర్ణతారుణ్యమును వికాసమొందునుగాత.

కం॥ గుత్తంపుగుబ్బచన్నులు
మత్తగజమనోజ్ఞగమనమాధుర్యంబుల్
బిత్తరివాల్చూపులు గల
యత్తరుణు లె వేంకటాద్రి యరవిందముఖుల్.

కం॥ అబ్బురపురూపసంపద
తబ్బిబ్బులు గల్గఁ జేయుతారుణ్యము పై
నుబ్బెడుగుబ్బలుగలయా
బిబ్బోకవతుల్ కళింగభీతమృగాక్షుల్.

తే॥ కలితకల్హారమాలికావలయితోరు
దీర్ఘబంధురకబరీవిదీప్త లగుచు
విటులుచేసినసత్వాణ్యావిసర మనఁ గ
వచ్చువారలు ద్రావిడవనజముఖులు.

కం॥ కుందనపుంబొమ్మలగతి
నందంపుంగనులరీతి నసమాస్త్రునిశ్రీ
సుందరిక్రియఁదోఁచెడునీ
కుందరదన లెన్న గౌడకువలయనేత్రల్.

కం॥ చందురునిరేక లో యర
విందాస్త్రునిపుష్పబాణవితతు లో యనియె
న్నం దగుఫేనపీపాండుర
సుందరచేలల్ మనోజ్ఞచోళాబ్జముఖుల్.

కం॥ బంగారురంగు లీనెడు
నంగంబులకాంతి పల్లవారుణపదముల్
శృంగారవేషములుగల
యంగన లెన్నం గ ఘూర్జరాంబుజపాణుల్.

వీర లెక్కడ కేగుచుండువారలో! (నేపథ్యంబున గంభీరధ్వని విని)

గీ॥ దైవవేశ్యాలసద్లాస్యతరళచరణ
మంజుమంజీరశింజితమధుర మగుచు
మహితశంఖనినాదంబు మందలించె
దేవదేవునిమధ్యాహ్న సేవవేళ.

మాధ్యందినభగవద్దర్శనంబునకు నీపౌరకాంతాకదంబం బరుగుచున్నయది. ఈమధ్యాహ్నసమయంబున,

సీసము.

గృహమరాళంబులు బహుతాపభరమున వాపికాంతరములవరుసఁజేరె
నట్టువపులుఁగులు చెట్టులక్రిందట శిశిరాలవాలము ల్జెంది నిలిచెఁ
జిమ్మనగ్రోవులఁ జేఁబూని జలకేళి సల్పఁ గాఁ దరుణులు సాగి రెలమి
పద్మబాంధవుతాపభర మోర్వఁజాలక కొణిగెఁ బారావతకులము నిలిచె
రాజవీధుల సంచారరాగ ముడిగె
నీడలను నిల్చికోర్కులు నిండి పచ్చె
భామినీకుచముల శీతభావ మెచ్చె
మట్టమధ్యాహ్నతాపంబు మఱియుఁ బొడమె.

ఇప్పు డీవీథిం జన శక్యంబుగాదు (పార్శ్వతలంబున నవలోకించి) నాకుం బూర్వపరిచయంబు గలమాకందమంజరి యిదె వచ్చుచున్నయది. ఓమదనునిషంతీ, ఇంతీ, ఏమనియెదవు?

కం॥ కాంతాస్మరశరదుర్భర
సంతాపము వేగఁ బాపఁ జాలెదునీ మే
నెంతయు వాఁడెను గాంత యొ
కింతతడవు నిలిచి యిచట నేగుము సుఖవై.

అనియా యంటివి! అట్ల కానిమ్ము. (అని నాట్యంబునం దన్మందిరంబుల బ్రవేశించి) ఓ మాకందమంజరీ, ఏ మనియెదు?

క॥ చల్లని గొజ్జంగి జలముల
కల్లోలము లొప్పుకుల్యకలమధ్యమునం
దుల్లసిలుచు న్వసింపుము
పల్లవబిసకాండకలితభాసురశయ్యన్.

అనియా! (నాట్యంబుననుపవిష్టుండై) ఓ కలకంఠీ,

క॥ బిసకాండపాండిమం బై
యసమశరునిచేతి కులుకుటద్దమువోలెన్
మిసమిసలు దేఱునీమో
మసదృశ మగుసంతసమున నగు ముద్దుగొనన్.

ఏమనియెదవు?

అందు కిత్తటి యుత్తమంబు గాదు. కొన్ని నెలలు జరుగనిమ్ము. అనియా!

ఇందుచే నీవాపన్నసత్త్వ యని తెలిసికొంటి. ఆతపవేగంబు నుశమంబు నొందినయది. ఏఁ బోయివత్తు.

(అని లేచి కొన్ని పదంబు లరిగి॥ పురోభాగంబునకు దృష్టులు నిగుడించి॥ ఆశ్చర్యంబుతో)

క॥ ఇదె విప్రవిటుం డొకఁడిట
మదిఁగొంకుచు నిరుగుపొరుగుమనుజులఁ గనుచున్
బెదరుచు దురదుర వేశ్యా
సదనంబున దూరె వీనిచరితముఁ గందున్.

(అని యాయింటం బ్రవేశించి)

ఓ కుక్కుటోపాధ్యాయ, నమస్కరించెదను. భవత్సమాగమంబున నీమాధవి ధన్యయయ్యె నని వినియున్నాఁడను. ఇది యిప్పుడు కన్నులారం గంటి. రత్నంబు లొసంగినఁగాని వేశ్యారత్నంబులు వశ్యలు గారుగదా? ఈపశ్యతో హరలవలపులు మిగుల బూటకంబులు. ఈయగాధహృదయల నలరించునంతటిధనంబు తమ కెక్కడిది?

ఓమాధవీ, యే మంటివి?

పురోహితవృత్తిచేఁ బాపం బనక సోపద్రవంబుగఁ బరధనంబుల నపహరించునీత నికి ధనంబునం గొఱంత గలదే? అనియా? మంచిది! పోయివత్తును.

(అని యరిగి॥ ముందుఁ జూచి॥ సవైచిత్ర్యంబుగ॥ నిలువంబడి)

కం॥ వదలనిరోషము లెసఁగఁగ
మదమున నొండొంటితోడ మార్కొని తలలం
గుదిగొని రక్తము దొరఁగఁగ
నెదురై డీకొనుచు నున్న వీయేడకముల్.

మఱియును.

వెనుకకుఁ బోవు డీకొనును వేగ శిరంబులు వ్రయ్య వాఱఁగాఁ
గనలుచు నేత్రయుగ్మమునఁ గర్బురకాంతు లెసఁగఁ జూచుచుకా
ఘనతరశృంగసంకలితకాంస్యవినిర్మితకింకిణీచయ
ధ్వను లెసఁగం గ మేషములు దర్పముతో జగడంబులాడెడిన్.

(అని యచ్చోటువాసి॥ కొన్ని పదంబు లరిగి॥ ఎదుటం గనుంగొని)

ఎవ్వతె యొ? ఈనాతి!

గీ॥ మీల నేలఁ జాలువాలుఁగన్నుంగవ
జాళువాహారంగు నేలుమేను
చందమామఁ గేరునందంపునగుమొగం
బెన్నఁ దర మె నాకుఁ గన్నెసొగసు.

దీని వృత్తాంతం బరయనగు.

(అనిసమీపించి),

ఓ వన్నెలాడీ, నీవెవ్వతవు?

చతురతరవారచంచరీకచికురావిలోకనసంజాతమహానందకందళితహృదయారవిందు లగువిటచేటవిదూషకప్రాయజనులచే నవిరళమార్గం బగునీ వేశవాటికామార్గంబున శారద రాకాచంద్రవదన లగుద్రవిడసీమంతినీమణుల ననవరతంబు గనుంగొనుచు; విరహదవదహన దంందహ్యమానపథికజనత్రాణధురీణంబు లగు కేరళకాంతాకదంబంబులతో నిండారు నెయ్యం

బుల మెలంగుచు; నీరంధ్రపీనపయోధరలగునాంధ్రపురంధ్రీమణుల నెల్లప్రొద్దు జర్చించుచు; శంబరారాతిశాతతరశరనికరంబు లో యనఁ దగుగుజరాతిగజరాజయానలగజిబిజి ఘనతం గనుచు; అతనుశరపరంపరాసంపాదితరసికజనహృదయచింతాపనోదనవినోద లగుకర్ణాట చంద్రవదనలతో సరసంబు సలుపుచు; మదనోద్యానకేళీమరాళంబులగుమాళవమదవతీమణుల మందలించుచుఁ; దక్కుఁగలతరుణీనికరంబులవిలాసంబులచే నానందంబు నొందుచుండిరుగు చుండునాకు నిందనుకఁ గనంబడినదానవు గావు. అనభ్యస్తకపటలజ్జావిశేషభాసురంబు లగుచు ననవధీరితముగ్ధభావంబులై యొప్పు నీవీక్షణంబు లింతకుమున్ను కులకాంత యని యొఱింగించుచున్నయవి. బాలామణీ, ఏల తల వంచుకొనియెదవు? సిగ్గు పడకుము.

గీ॥ శాతసుమశరతతిహతిఁ జాలి పడఁగ
నోపక వలంతితనమున నువిద నేలు
కొనఁగ లేనట్టిమగనిపైఁ గోర్కి యెడలి
సుదతి విటులకుఁ దంగేటిజున్ను గాదే ?

అందుకుఁగా విచారంపడ నేల? నీవృత్తాంతంబు వినిపింపుము.

ఏ మనియెదవు ?

పురుషభూషణమా, వచింతు వినుము. నేను ఈనగరంబున నుండుకోశప్రవరుం డనువిప్రవరునికుమారుం డగువసుప్రవరునిభార్యను. నాభర్త తల్లిదండ్రుల కల్లారుముద్దుగఁ బెరిఁగినవాఁ డగుటం జేసి యప్రతిషిద్ధుం డై బాల్యప్రాయంబున వేశ్యల మరగి నాకు బుద్ధి దెలియునంతకు భోగబుద్ధి యేది రోగపూరితశరీరుం డయి యుండె. కొంతకాలంబునకు నాయత్త మగనిప్రక్కం బరుండు మని ముదలయిడె. అట్లు నేయుచుండుం గాని యొం డేమి యుం నెఱుంగ. నాపెనిమిటికిం బ్రాణసఖుండు ధనప్రియుం డనువాఁ డస్మదీయం బయినవృత్తం బెఱింగినవాఁడు పలుమఱు మాయింటికి వచ్చుచుం బోవుచు నేకతంబున నుండు నేని స్మితసుధామధురంబు లగుకటాక్షంబులఁ గాంచుచు నేమి యో యడుగఁ గమకించి యుఁ దనంతట విరమించుకొనుచుండు. నిరుపహతం బగునేకతం బతనికి దొరకకయ యుండె. ఇట్లుండ నొక్కనాఁడు నానాథుండు భోజనంబు చేసి నాయందిచ్చు తాంబూలంబుఁ జేకొని చనియె. నే నతండు శయనగృహంబునకుం జనియె నని యనుకొని యింటిపనులం జక్కఁబెట్టుకొని కొంతతడవునకుఁ బటకటింటం జేరి గాఢతరావకుంఠనపటసంవృతాకారుం డై పరుండి యుండువాని భర్త యని యెంచి యించుకేని యు సంశయంబుం జెందక వానిసరసం బరుంటిని. అంతనొకింత సేపటికి కించుక గూరుకుఁ బట్టెను. అప్పుడు నాకు,

గీ॥ బటువు లగుగబ్బిగుబ్బలు పట్టినట్లు
కులుకుఁగెమ్మోవి మొనపంటఁ గొఱికినట్లు
మోము మోమునఁ గదియించి కాముకేళిఁ
గలయ మొనసినయట్లు లోపలను దోఁచె.

అట్లు దోఁచినయనను భూతసుఖంబునకు సంతసించుచు మేల్కాంచిననాకు;

గీ॥ పైఁట దొలఁగి యుంట బటువుగుబ్బలమీఁది
ఱైక సడలి యుంట సైకముగను
పల్లవాధరమునఁ బలునొక్కు లుండుట
యెదుటియద్దమున ను విదిత మయ్యె.

అంత నేను ను తాదృశం బగుస్వప్నంబు మరలంగాంతు నో యనునాసం జేసి పైఁట మొదలగునవి సవరించుకొని నిదురించుచానివలెం బరుండితి. నాసరసం బరుండి యుండుమోసగాఁడు మొగంబుముసుఁగుఁ దీసి నాప్రక్కకు మరలి గాఢం బయినయుత్కంఠావిశేషంబున ను భయంబున ను సంభ్రమించుచు;

ఉ॥ మోమున మోముఁ జేర్చి తమి ముద్దిడి చెక్కిలి నొక్కి కౌఁగిటన్
వేమఱు జేర్చి గుబ్బలను వేడుకతో నెలవంక లుంచి యా
కాముకుఁ డాసఁ బోఁక ముడిఁ గౌతుక మొప్పఁగ వీడ్చి మత్కళా
ఘామములంటుచు న్గుసుమధన్వుని సేతకు నన్నుఁ బూన్పుడున్.

అట్టిసమయంబునఁ దలవాకిటితలుపుఁ దట్టి నాపేరు పెట్టి పిలిచినశబ్దంబు వినంబడెననియా? కటకటా సాధుతరం బయి యొప్పుసంగ్రామంబునందు చాపంబునకు జ్యాభంగంబు గల్గిన ట్లయ్యె. అంతం జరిగి నది యేమి? ఏ మనియెదవు? అట్లు వినంబడిన నది నామగనికంఠధ్వని యని యెఱింగి సరస నున్నవానిపయి శంకించి దిగ్గున శయనంబు డిగ్గి చీర సైరించుకొని యంతలోఁ దనపేరు సెప్పి మన్నింపు మని పాదంబులపయిం బడి వేఁడుకొనుచుండుధనప్రవరునిం గారవించి యుపాయంబు చింతించి దీపంబు సల్లార్చి వెనువెంట నతనిం దోడ్కొని తెచ్చి తలుపుప్రక్క నిలిపి కవాటంబు దెఱచి నాథుం డింటిలోనికిం జనిన యనంతరంబు విటకాని నొకముద్దిచ్చి వెలిచి పతియొద్దకుం జేరితి. అది దొట్టి యప్పుడప్పుడాసుందరునితో సందుసందులఁ బొందు వడయుచుంటిని. ఇది నామగనికిం గొన్నిదినంబులకుం దెలిసిన నతండు నన్ను వెడలనడఁచె. ఇయ్యెడకుం జేరితిని. అనియా?

కష్టము కష్టము!

గీ॥ దారుకావనకాంత లందఱు ను హరుని
గోపకామిను లందఱు గోరి హరిని
గూడి రని విందు వెలిచి రే యాఁడువారి
మీ కె యీవిధి నెఱసె నో మీననేత్రా.

ఇందుకుఁ దార్కాణ గా నహల్యారమణితో నింద్రదూతిక సెప్పనచ్చోటివచనంబు వినుము.

ఉ॥ ఇంతులపాపముల్ పతుల కింత య కాని ప్రసక్తి లేదు కా
సంతయువారికంచు స్మృతులన్నియుఁబల్కను కాదటంచు నిం
తంత యుఁ గల్గె నేని బుతువైనఁ జను న్మఱి చింత యేల నే
కాంతకు సమ్మతుం డయినకాంతునిఁ జెందుట యొక్క నేరమా.

నీమగండు నవమంజరీనూతనరంగాధిరోహణమహోత్సవంబున కేగుదెంచు. ఆత నికి మే మందఱము ను బుద్ధి చెప్పి నిన్నుఁ దోడ్కొని పోవునట్లు లొనరించెదము. ఏఁ బోయివత్తు.

(అని కొన్ని యడుగులరిగి॥ అచ్చెరుపాటుతో)

ఉ॥ భోగముభూమిపై నిలిపిపూత్కృతులొక్కమొగి న్రచించుచు
ద్వేగము దోఁప రోషమునఁ దేరి కనుంగొను చెల్లదిక్కులన్
వేగ న రేంద్రుపాట విని వేమఱునాత్మఫణంబువిప్పుచున్
నాగకులేంద్రుఁ డాడెడి మనంబున హర్షము భీతి పుట్టఁ గన్.

ఇట్టిక్రూరజంతువు సయితము మానవుల కడంగుచున్నయది. విధిబలంబున కెద్దియుఁ దప్పఁదు గదే? ఇట్లు మత్తగజంబు లను గట్టుచున్నారు.

(నేపథ్యంబునఁ దూర్యధ్వనులు వినం బడుటయు॥ తిరిగి నిక్కి చూచి॥ యానం దంబుతో)

ఉ॥ ముందరతూర్యముల్ మొరయమోహనవేషముగాంచువారి కా
నందము మానసంబుల ఘనంబు గఁ బర్వఁ గఁజేయ రత్నపుం
గందపుఁగిన్నెఁ జేత నిడి కాంతలు వేలకొలంది గొల్వఁగా
చందనగంధి వచ్చెఁ గనుసన్నలచే విటులం గరంచుచున్.

ఇది యెవ్వతె యో యెఱుంగ!

(నిరూపించి చూచి॥ ప్రత్యభిజ్ఞతో)

తెలిసికొంటి తెలిసికొంటి! కామమంజరికూఁతురు మణిమంజరి గదా యిది! దీని చెలియలియుత్సవంబునకై కదా యేఁ జనుచున్నాఁడను.

ఓమణిమంజరీ,

చం॥ గురుజన మింట లేని యెడ గొబ్బునఁ బైఁబడి కౌఁగిలించుటల్
గరగరి మీఱ మోవిఁ బలుగంటులు నేర్పడ బాలి నొక్కుటల్
సరసుఁడెఱుంగు నేమొ యని చప్పుడు సేయక వచ్చి కూడుటల్
వరగుణ యుల్లమందు నెడఁబాయని ప్రేమఁ దలంతు నెప్పుడున్.

ఏమనియెదవు?

ఓముద్దుమరందీ, యీసరసంపుమాటలు నిలుపుము. నాకు వలయుధనం బొసంగి యుంచుకొని యున్న భోగవర్ధనుండు నా వెనువెంట ననతిదూరంబునన వచ్చుచున్న వాఁడు. చిన్నతనంబునం జరిగినపనులు అతని చెవి కెక్కెనేని వెక్కసంపడు. అనియా?

గీ॥ మరల నెప్పుడు నీతోడ మదనతంత్ర
సంగతులఁ గూడి యసమానసౌఖ్యగరిమ
నొందుభాగ్యంబు గల్గు నోమందయాన
యాసఁ దెల్పుము పతి వచ్చునంతలోన.

ఓమణిమంజరీ, నవ్వుచు నేమి యో చెప్పెదవు?

పురుషభూషణమా, యిఁక మాయింట న యుండెదవు గదా? సమయంబు దొరికెనేని సంఘటనం బలభ్యం బగునే? మావారు నీరాకకుం బ్రతీక్షించుచున్న వారు. నేను నీనగరంబునం గలయస్మదీయబంధుజనంబుల పరిణయోత్సవంబునకుం బిలువ నేగుచున్న దాన. వేగిరంబ మరలివత్తు. పరిణయమంగళకార్యంబులకు నంతరాయము లేకుండ నీ వక్కడకుం జనుము అనియా?

అట్ల కానిమ్ము (అని త్వరితంబుగఁ జని॥ ఎదుటం గని॥ ఆహ్లాదంబుతో)

చం॥ వెనుకకుఁ బోయి కంతములు వేగమె ముందుకుఁ జూచి కన్నులన్
ఘనతరవిస్ఫులింగములు గ్రాలఁగ వైరిని జూచి పల్లవుల్
మనములఁ గోప ముప్పతిల మండుచుఁ జండరవంబు సేయుచున్
మునుకొని పుంజులి య్యెడను ముట్టుచుఁ బోరఁగ జొచ్చె హెచ్చుగన్

సీ స ము.. [నడుచు

ఎగసి యొండొంటిపైఁబగ పెచ్చు పెరుఁగంగఁ జరణంబులను శత్రుశిరము
ప్రతిపక్షి చేసెడు పాదప్రహారముల్ దప్పించుకొను మహాధైర్య మెసఁగ
పక్షవిక్షేపసంభవమహావాత్యచే సంగి దుమారంబు నిండఁజేయుఁ
జరణబద్ధోల్లసచ్ఛురికాహతుల వైరితనువుఁ జీల్చును మదోదగ్రవృత్తి
నాయుధాహతిఁ జీలికలైనయట్టి
తనువులను రక్తధారలు దట్ట మగుచు
గారుచుండంగ మేనులు గంప మందఁ
గోపమునఁ బోరుచున్న వీకుక్కుటములు.

(పశ్చిమదిశం గాంచి) ఇదె పద్మినీమనోహరుండు పశ్చిమాశాసంయోగరక్తుండై యపరశిఖరిసానుతటవిరూఢకుంజంబు లనుసంకేతస్థలంబులం జేరెడి నో యన నంతర్హితుం డగుచున్నవాఁడు. కోడిపందెంబుఁ జూచుచుఁ బ్రొద్దు వోవుట యెఱుంగనైతి (అని సరభసంబుగఁ జని॥ ముందరం గని ॥ మహాముదంబుతో)

సీ స ము.

కమనీయకాంచనకదళికాస్తంభసంబద్ధమణిస్తంభభాసురంబు
మరకతమాణిక్యమహనీయవిద్రుమతోరణమాలికాద్యోతితంబు
రమ్యచీనాంబరరాజికల్పితనూత్నమంగళధ్వజపఙ్క్తిమండితంబు
మాకందపల్లవమండితతపనీయపూర్ణకుంభద్వయవర్ణితంబు
ఘుమఘుమితచందనాగరుకుంకుమాది
గంధజలసిక్తపురవీధికాయుతంబు
కీర్ణసుమబృందపరిమళాకృష్టషట్ప
దంబు పరిణయగృహము ముదంబుఁ గూర్చె.

మఱియును.

గీ॥ మందిరముఁ జుట్టుకొని యుండుమంచితీవె
పందిరులలోన మాకందపాదపముల
క్రింద రతనంపుడోలలయందు చంద్ర
వదన లూఁగుట హృదయసమ్మద మొనర్చె.

(ఉల్లాసంబుతో)   ఇయ్యెడ

గీ॥ మదవతులు దొండపండ్లు బల్మాఱిడంగ
రాజకీరము లవి మాని రక్తి హెచ్చు
వారియధరంబులను నొక్క జారులకును
వానిపైఁ గోప మించుకఁ గానఁబడును

(సప్రణయంబుగ) పౌర నాయసంగుం జెలికాఁడు నన్నుం గాంచి నగుమొగంబుతో నెదుర్కొనుచున్నవాఁడు (అని యతనిహస్తంబుం బట్టుకొని) సఖా, శృంగారశేఖరా, కువలయపతికి నీకుం గుశలంబె కదా? ఆరామామణిం దోడ్కొని యేగుదెంచితివే? ఏమని యెద వేమనియెదవు? నీకుం జరిగెడునిట్టిమహోత్సవంబునకుఁ బ్రియాసహాయుండ నై యే రాకయుందునే? అనియా? మేలు మేలు! ఇప్పుడు పరిణయసదనంబున నేమి జరుగుచున్నయది? ఏ మనియెదవు? ఇప్పు డ కనకమంజరి తనకూఁతు నవమంజరిని పన్నీటం జలకంబాడించి మంగళాలంకారం బొనరింపఁ దనద్వితీయపుత్రిక యగుమదనమంజరికి ముదల యిడిన నమ్మగువ యట్లొనరింప సర్వాలంకారాలంకృత యగుతనకూఁతుం గాంచి దీనికిం దగినమగండు సుమశేఖరుం డ యని నుడివి మనంబున నుప్పొంగుచుఁ దన్మహోత్సవసమాగతు లగుపల్లవుల సంభావించుచు ముంగిట నిలిచి భవదాగమనంబుం బ్రతీక్షించుచున్నయది. మందిరంబునం బ్రవేశింపుము. అనియా?

(ప్రవేశం బభినయించి) శృంగారశేఖరుఁడా, యేమనియెదవు? అదె ముద్దులల్లుండవగునినుం గాంచి కనకమంజరి సంతోషవికాసభాసురముఖియై యెదు రేగుదెంచుచున్నయది యనియా? ఓకనకమంజరీ,

కం॥ కుశలం బె నీకు సుతలకు?
వశగత లై యున్నవా రె వారలు నీకుఁ?
కృశమధ్య కొక్క లెల్ల ను
భృశము గఁ జేకురు నె? మధ్యభేదము లేదే?

ఓకనకమంజరీ, యే మనియెదవు? ఓ మహితగుణమండనా, నీవు నాకల్లుండ వగుటఁ జేసి కుశలంబునకు మనోరథపరిపూర్తికి నేమి కొఱంత యున్నది! నాకుమారికారత్నంబుల గుణంబులు నీ వెఱుంగని వే? పాదార్పణానుగ్రహంబుచే మాయిల్లు పావనంబు సేయుము అనియా? అ ట్ల కానిమ్ము (అనిగృహాంతరంబునకుం బోయి॥ కలకలంబువిని॥ సవినయంబుగ) ఓ మిత్రరత్నములారా, ప్రత్యుత్థానమాత్రంబున బహూకరింపంబడితిని. చాలు! మీయున్న నెలవులం గూరుచుండుఁడు ఓ శృంగారశేఖరా,

సీ స ము.

మణిమయమహనీయమంగళదీపికా స్తంభరాజివిరాజితాతిమృదుళ
చిత్రకంబళప త్రిశృంగారితవిశాలకక్ష్యాంతరనితాంత కాంతమధ్య
నిక్షిప్తపీటకానికరనిర్మలఘనసారజంబీరసన్నారికేళ
మాకందముఖనవ్యమహితఫలోత్కరరాజితం బై గృహరాజ మిపుడు
వేడ్కఁ జూడఁగ నేతెంచువిటులఁ జూచి
చిన్నినవ్వులు వెలయంగ వన్నెగుల్కు
గడనచేడియ లెల్లచోఁ గలసి తిరుగ
ముదముఁ గూరుచుచున్నది హృదయమునకు

(నేపథ్యంబున మృదంగధ్వని వినంబడుట యు)

కం॥ నవజలధరపటలావి
ర్భవదతిగంభీరనినదభావ్యం బగుచున్
నవమురజమధ్యమస్వర
మవగత మై యుల్లమునకు హర్షముఁగూర్చెన్.

ఏ మనియెదవు? ఇప్పుడు రంగస్థలంబునందు నాట్యాచార్యులు మృదంగతాళవేణు వీణాదివాద్యంబులతో నవమంజరీనాట్యవిలోకనోత్కంఠాతరంగితమానసు లగుచు సభికు లు సూచుచుండం దదీయనియోగంబునం జేసి నాట్యకలారహస్యసర్వస్వవేది వగునిన్ను సభా నాయకత్వం బంగీకరింపఁ బ్రార్థించుచు వేచియున్నవారు. అనియా? అట్ల కానిమ్ము! (అని సభామధ్యంబున నమర్పం బడియుండుమణిమయాసనంబునందు నాట్యంబునం గూరు చుండి)

ఓచెలికాఁడా, చూడుము.

కం॥ జలధరపటలవినిర్గత
సలలితశశిలేఖ వోలె సఖ కాండపటం
బలి వేణి వెడలెఁ గలువల
విలుకాని జయాస్త్ర మనుచు విటు లెద మెచ్చన్.

ఈమనోహరాంగినాట్యాలంకారంబు నామదికి ముదం బాపాదించుచున్నయది.

సీ స ము.

గుదియఁగట్టినగబ్బిగుబ్బచన్నులపైనముత్తియంపుసరాలుహత్తుపఱిచి
బలితంపుఁదొడలకుఁ జిలుఁగుజాళ్వామించునర్ధోరుకంబుపై నలవరించి
బటువులౌపిఱుఁదులపైనఁదళ్కులుగుల్కురతనంపుమొలనూలురహిధరించి
మెత్తనియడుగులనత్తమిల్లఁగఁగుల్కుటందియల్ బాగుగాఁబొందుపఱి
చూచువారలహృదయంబుఁ జూరఁగొనెడి [చి
మొలకనవ్వులు మోమున మురువుగుల్క
జగముఁ గెల్చినవీరుఁ డౌశంబరారి
విజయలక్ష్మి యనం దగి వెలఁది యొప్పె.

మ ఱి యు.

కం॥ జడ యల్లి కురులు జాజులు
ముడిచినసొగసొకటె చాలు మోహముఁ గూర్పన్
కడమబలునీటు లెన్నఁ గఁ
దడఁబడు శేషాహియైన ధాత యు నైనన్.

శృంగారశేఖరా, కనుఁగొను మీకాంతారత్నంబు నాట్యాచార్యులకు వలగొని వచ్చి నిలిచి నన్నుం గాంచి కించిల్లజ్జాకులితలోలవిలోచన యై మొగంబునం జిన్నినవ్వొలయఁ గరకమలంబులు ముకుళించి యంజలిబంధంబుఁ గావించి సభాసదులకు యథోచితంబు గ మన్నన లొనరించి యంసనతంబు లయినబాహునాళంబుల నడుమున నిడుకొని నర్తనంబున కుపక్రమింప గీతం బాలోచించుచున్నయది. (నేపథ్యంబున)

శ్లో॥ * శ్రుతరూపసంపదో యం దృష్టః ప్రియ ఇత్యతీవ మే చేతః
సంప్రత్యుత్కంఠార్త్యా సంతప్తం ముహ్యతి ప్రేమ్ణా ॥

---

* ప్రియునిరూపసంపదల మున్ను వినియుంటిని. అట్టివానిం గనుఁగొంటి నిగాన నిప్పుడు నామనం బుత్కంఠం జెంది యందుచే నైనయార్తివలనఁ బ్రేమంబు పెచ్చుపెరుగ మోహంబు నొందుచున్నయది.

ఉత్కంఠ యనఁ గా సర్వేంద్రియసుఖాస్వాదంబుం గలిగించువస్తువును బడయం గోరి దాని మనోరథించుట.

(సుమశేఖరుండు) ఓశృంగారశేఖరా, ఏమనియెదవు? మిత్రమా, కంటి వే యీ నవమంజరికాభావంబును! అనియా? (మరల నేపథ్యంబున)

కం॥ చల్లనివాఁడన నగు నే
యుల్లముఁ దపియింపఁ జేసె నూర్వశి యతఁడా
ఫుల్లాంబుజాతబాణుని
నల్లదె పైకొలిపెఁ జంద్రు ననలము చేసెన్.

(సుమశేఖరుండు) శృంగారశేఖరా, యీపద్యభావం బెవ్వానిం గుఱించినయది యొ? ఏ మనియెదవు? అది యుఁ గ్రమంబు గ వెల్లడి యగు ననియా? భళిరా యీ యన్నులతలమిన్న యభినయచాతుర్యం బేమని పొగడం గలవాఁడ.

సీ స ము.

కంబుసౌందర్యమంగళ మైనగళమున జిలిబిలిపాట ముద్దులు నటింపఁ
బల్లవతల్లజపరిభావిహస్తము లర్థజాతంబుల నభినయింప
ఖంజనచయరమాభంజనం బగుకన్నుఁగవను భావంబులు గ్రాలుచుండఁ
గల్హారకమనీయకాంతిరంజితము లౌపదములు తాళానుబంధ మొనయఁ
దాళములు దీర్చుచోఁ దనంతట న కదలు
వజ్రతాటంకములకాంతి వఱలి చెక్కు-
టద్దములఁ దోఁచి తద్ద యు ముద్దుగుల్క-
వేడ్కలిగురె త్త నాఁడె నివిద్రుమోష్ఠి.

మఱి యు.

కం॥ ప్రియుఁడనుచు నన్నుఁజూపుచు
భయశోకములందు దీనభావము దోఁపన్
దయ యుంచు మనుచు వేఁడెడి
క్రియఁ దనభావంబుఁ జూపెఁ గ్రేఁగన్నులతోన్.

ఓ మిత్రమా,

కం॥ జిలిబిలిచెమటలు గ్రమ్మెడు
కలకంఠిమొగంబుఁ దమినిఁ గరఁగుచుఁ మదిలో
బలుమారు ముద్దు లాడక
వలరాజుం గెలువ నింక వశ మే నాకున్.

ఏ మనియెదవు ? అది యు వేగిరం బ సమకూరు ననియా ? (నేపథ్యంబున)

కం॥ సుమ శేఖర యీసుదతీ
రమణీయతఁ జూడ నీకు రమణి యగుట యే
క్రమ మని తోఁచెను నీవీ
విమలాంగిని గూడి మించు వేడ్కలు గను మీ.

(సుమ శేఖరుండు) ఔరా సభాసదులు నిట్ల యనుగ్రహించెదరు. ఓ యార్యులారా, భవన్నియోగంబు శిరంబునం దాల్చితిని. ధన్యుండ నైతిని. మఱి యు నే మాన తిచ్చెదరు? అట్లైన నీనవమంజరికిఁ గళత్రపత్రంబు వ్రాసి యిమ్ము, అనియా! మఱి యు మేలయ్యె. ఓ శృంగారశేఖరా, నాయభిమతం బెఱింగి యింతలోన వ్రాసితివి. భళిరా నీహస్తలాఘవంబు ను బుద్ధిచాతుర్యంబు నేమందును! నాహస్తంబున కందియిమ్ము. (అని నాట్యంబున నందుకొని) ఓయార్యులారా, చదివెదను వినుండు. (చదువుచున్నాఁడు)

స్వస్తిసమస్త సురనికరమౌళితట ఘటితమణిమంజరీపింజరిత-చరణకమలుం డగుదేవదేవుని యాజ్ఞానుసారంబు గఁ బ్రవర్తించెడికలియుగంబున నైదువేలు ను రెండువర్షంబులు చనిన ప్లవనామసంవత్సరంబునం జైత్రమాసంబున శుద్ధత్రయోదశినాఁడు సుమశేఖరుం డను నేను కనకమంజరీగర్భశుక్తిముక్తాయమానం బయి వెలయునవమంజరికి వ్రాయించి యిచ్చినకళత్ర పత్రం బేమ న్నను.

సీ స ము.

ఈదినముం దొట్టి యీనవమంజరి నాకుఁ గళత్ర మై నడచుకతన
దిన మొక్కటికినూఱుదీనారములు మేలుతగటుపట్టాంశుకద్వయముమఱి
సరిగబుటేదారుసగతునున్నాంబట్టుముత్యాలతైకలు ముత్తెసరులు [యు
కస్తూరికుంకుమకర్పూరములు మంచిజవ్వాజి పునుఁగు ను జందనంబు
మాలతీజాతికాసుమమాల్యచయము

కప్పురపువీటికలు నూఱుక్రముకములు ను
మఱి యు నెయ్యోవి మగువ దా మానసమునఁ
గోరు నవి యెల్ల నిచ్చెదఁ గూర్మి మెఱయ.

ఇది నాయభీష్టపూర్వకంబు గ వ్రాయించినకళత్రపత్రము. సుమశేఖరునిసంతకము. శృంగారశేఖరునిహస్తలిఖితము. ఇందుకుసాక్షులు. వసంతసేనుఁడ నెఱుంగుదును. రాగవర్ధనుఁడ నెఱుంగుదును. (అనిచదివి) ఓఆర్యులారా, యే మానతిచ్చెదరు? ఇది నవమంజరికరకమలంబున నిడు మనియా? తదీయకరతలసంస్పర్శసుఖంబుకంటెఁ బ్రార్థనీయం బొండు గలదె? యట్లకానిండు. (అని యాపత్రంబు నందియిచ్చి॥ స్పర్శసుఖం బభినయించి)

కం॥ హరిచందననవపల్లవ
వరకోమలభావరక్తవనజాతశ్రీ
సురుచిరనవమంజరికా
కరయోగసుఖంబుఁ బొగడఁ గల నే పెలుచన్.

(నేపథ్యంబునం గలకలానంతరము) సభాసదు లందఱు ను తమకుం గలప్రమోదభరంబుం దెలుపఁ గరతలధ్వను లాచరించెదరు. ఓఆర్యులారా, యింక నే మానతిచ్చెదరు? ఓసుమశేఖరా, మఱి యు నీ కేమిప్రియంబు సమకూర్పంగలవారమనియా! ఓ ఆర్యోత్తములారా, ఇంతకంటెను మఱేమిప్రియంబు గావలసియున్నది! అయిన నిదియగుంగాత,

భరతవాక్యము.

కం॥ నరపతులుపుణ్యమూర్తులు
ధరణిని బాలింత్రుగాత ధర్మనిరతులై
నరులు నిరామయులై శ్రీ
ధరునికృపం గాంత్రుగాత దద్దయు సుఖముల్.

అని నిష్క్రాంతుండయ్యె.

సుమనోవినోదనభాణము
సమాప్తము.

శ్రీ రాధాకృష్ణ పరబ్రహ్మణే నమః.

శ్రీరస్తు.

నాయొద్ద వెలకు దొరకుముద్రితగ్రంథములజాబితా.

1. **శ్రీకృష్ణకథామంజరి.**—అనువచనభాగవతము. ఇది పద్యములు గలసి యుండువచనగ్రంథము. ౩౬౦ పేజీలు గలిగిన గొప్పగ్రంథము. దీనివెల రూ. 2-0-0. అంచెకూలి 0-4-0. ఇందులో నాంధ్రభాగవతమునందు లేని కృష్ణకథలు, దేవీభాగవతము, బాలభాగవతము, గర్గభాగవతము, శుకభాగవతము. బ్రహ్మవైవర్తపురాణము, విష్ణుపురాణము, శ్రీహరివంశము, మహాభారతము, పద్మపురాణము, ఉగ్రసేనాశ్వమేధము మొదలగుగ్రంథములనుండి యెత్తి పౌర్వాపర్యక్రమము ననుసరించి వ్రాయంబడియుండు. ఇందలికథ లపూర్వములు నద్భుతములును వినవిన నింపుఁ దులకింపం జేయునవియై యుండు. ఇది యెల్లవారికి మిగుల ముఖ్యము.

2. **చమత్కారకథాకల్లోలిని.**—ఈ గ్రంథము నవరసభావాలంకృతము లగుపద్యములు గలసియుండుమనోహరవచనశైలితో వ్రాయంబడియుండు. దీనివెల రూ. 0-14-6. అంచెకూలి. 0-1-6. ఇది రోచనుఁడనుపేరఁ బ్రసిద్ధుఁడగు రాజకుమారుఁడు; మందారమాల, మదనమాల, మదనసేన, వసంతసేన, మదలేఖ, చందనలేఖ లనుకాంతారత్నంబులం బెండ్లాడినచరిత్రము. ఇందుం గలచమత్కారావహ మగు కథాసందర్భవైచిత్ర్యము అద్భుతమై రైనాన్ నావల్, అరేబియన్ నైట్సు మొదలగు కథాగ్రంథంబుల నతిశయించి పఠియించువారలహృదయంబులకుం బైపై నుల్లాసంబు నాసయుఁగల్పించుచు ననేకావర్తులు తుదముట్టంజదివినను మరలమరలఁ జదువవలయునను నుత్కంఠంగలిగించుచుండును. నాయకనాయకీజనంబులు దాసీజనంబును క్రీడాశుకంబులును ఆయాసందర్భోచితములుగఁ జెప్పినచాటుశ్లోకంబులు వానియర్థంబులతో నడుమనడుమఁ జేర్పంబడియుండును. ఇదియొకయద్భుతమగు కథాగ్రంథము. మిగులరసవంతము. ఇది ప్రతిమనుజుఁడును చదివి విని యానందింపఁదగినది.

3. **ఆంధ్రకల్కిపురాణము.**—ఈగ్రంథము శ్రీభాగవత మహాపురాణమున కుపపురాణమని వ్యాసమహర్షి రచియించియుండుసంస్కృత కల్కిపురాణమునకు సరిగా నాంధ్రపద్యకావ్యముగ రచియింపంబడియుండు. దీనివెల రూ. 1-0-0. అంచెకూలి 0-2-0. శ్రీహరి దశావతారములలోఁ గడపటిదియగు శ్రీకల్క్యవతారచరిత్రము దీనియందుఁ జెప్పఁబడియుండును. ఇదిరామకృష్ణావతారచరిత్రములవలె మిగులగొప్పదియై రసావహంబై యుండు, పద్యములు రసవంతంబులుగా నుండును. ఇది యుపభాగవతము గనుక భాగవతమువలె నెల్లవారును జదువఁదగినయది.

4. **ఆంధ్రతనిశ్లోకి.**—అను శ్రీరామాయణశ్లోకరత్నావళి. ఈగ్రంథము ద్రావిడభాషలో పెరియ వాచ్చాంబిళ్ళె యనువారు రచియించిన తనిశ్లోకికి సరిగా నాంధ్రీకరిం

పంబడినది. దీనివెల రూ. 1 - 0 - 0. అంచెకూలి 0 - 2 - 0. శ్రీరామాయణమునందలి ముఖ్యములగు కొన్నిశ్లోకములకు శ్రుతిస్మృతిపురాణవాక్య సమ్మతముగా సత్సృతములగుమహార్థంబులను, ఒక్కొక్కదానికిని నలువదియేఁబది విధములుగ నుపన్యసింపంబడియుండు. ఈమహార్థంబులు వినవిననరుదై మనోరంజకములుగ నుండును. వాల్మీకిహృదయం బిది పఠించినఁగాని యెఱుంగ దుస్తరము. మధ్యోదాహృతములగు వాక్యములకర్థము వ్రాయంబడి యుండును. ఇది వైష్ణవులకును తక్కిన రసికులకును నత్యాదరణీయము.

5. **మహాకవికాళిదాసచరిత్రము.**— ఇది రెండుభాగములుగ ముద్రింపంబడియుండును. వెల రూ. 0 - 12 - 0. అంచెకూలి 0 - 2 - 0. ఇందు భోజరాజునకును ఇతరకవులకును విలాసవతి యను వేశ్యారత్నమునకును అమరకుడను రాజపుత్రునకిని కాంచనమాలయను వేశ్యామణికిని కాళిదాసునితోఁ జరిగిన చిత్రచరిత్రము. పద్యములు గలసియుండు వచనశైలిగా వ్రాయంబడియుండు. ఇందుసమశ్యాశ్లోకము లర్థములతోనను మనడుమ నుదహరింపంబడియుండును. ఇది యెల్లవారికి నుపయోగించుపుస్తకము. శ్యామలాదండకమున కర్థ మింపువ్రాయంబడియుండు.

6. **శ్రీతులస్యుపాఖ్యానము.**—ఇది బ్రహ్మవైవర్తపురాణమునుండి యెత్తి వ్రాయఁబడినది. పద్యములతోఁగలసియుండు వచనగ్రంథము. దీనివెల 0 - 8 - 0. అంచెకూలి 0 - 1 - 0. శ్రీవైకుంఠంబున గంగాసరస్వతులకుఁ గలిగిన కలహమునందు సంప్రాప్తమగుశాపముచే లక్ష్మి తనయంశముచేతఁ దులసి యనురాజకన్యకయై భూమియందు జన్మించి గోలోకంబునఁ జరిగిన యొకచరిత్రమునుబట్టి శంఖచూడునికిం బత్నియైయుండి నారాయణుని కపటముచేతఁ దుడకుఁదత్పత్నియయ్యె. ఈచరిత్రము మహాద్భుతముగానుండును. కథాసందర్భము నవరసంబులునిండి శృంగారవీరరసంబులచే నధికముగాఁ బ్రకాశించుచుండును. ఎల్లవారును తులసీని బూజించువారేకాని యీచరిత్రమించుకయైనఁ దెలిసినవారుగారు. స్త్రీలు బాలురును జదువందగిన సులభమృదుమధురశైలితో వ్రాయంబడియుండు పురాణకథ యంతగారసవంతంబైయుండదని యనాదరించువారునుగలరు. ఇది పురాణకథయయ్యును కాదంబరీప్రముఖంబు లగుశృంగారకావ్య గ్రంథములకంటె నతిమనోహరంబైయుండును. పుణ్యచరిత్రమయి చదువునప్పుడు మహాసంతోషంబుఁగల్పించుచుండు నీగ్రంథముసర్వజనుల కత్యాదరణీయము.

ఈగ్రంథములు దళసరపు గ్లేజుకాగితములయందు మంచియక్షరములచే ముద్రింపఁబడినవి.

వి. పి. పోస్టుమూలకముగాను పంపఁబడును.

ఇట్లు,

చిలకపాటి - వేంకటరామానుజశర్మ,

నెంబరు **34**, వెంకట్రామయ్యవీధి, చెన్నపట్టణము.

భాణలక్షణమ్

శ్లో॥ భాణస్సుధూర్తచరితం స్వానుభూతంపరేణవా। యత్రోపవర్ణయేదేకః పండితో విటః ॥ ౧ ॥ సంబోధనోక్తిప్రత్యుక్తీ కుర్యాదాకాశభాషితైః । సూచయేద్వీరశృంగారౌ శౌర్యసౌభాగ్యసంస్తవైః ॥ ౨ ॥ భూయసా భారతీవృత్తిః కైశికీంకం తమ్ । ముఖనిర్వహణే సాంగే లాస్యాంగానిదశాపిచ ॥ ౩ ॥ లాస్యాంగానితు। శ్లో॥ గేయంపదం స్థితం పాఠ్యమాసీనం పుష్పగండికా। ప్రచ్ఛేదకం త్రిమూఢంచ సైంధవాఖ్యం ద్విగూఢకం ॥ ఉత్తమోత్తమకం చైవ ఉక్తప్రత్యుక్తమేవచ । లాస్యేదశవిధం హ్యేతదంగనిర్దేశకల్పితం ॥ ౪ ॥ ఇతి॥

అన్యత్ర.

శ్లో॥ భాణస్యవిధానమతో లక్షణయుక్త్యా ప్రవక్ష్యామి । ఆత్మానుభూతశంసీ పరసంస్థవర్ణనావిశేషశ్చ ॥ ౧ ॥ ద్వివిధాప్రయోగోహిభాణః విజ్ఞేయస్త్వేకపాత్రశ్చ। పరవచనమాత్మసంస్థం ప్రతివచనైస్సోత్తరైర్గ్రథితవాక్యం॥ ౨॥ ధూర్తవిటసంప్రయోజ్యో నానావస్థాంతరాత్మకశ్చైవ । వస్తుసమాంకః కార్యః సతతంకావ్యైర్బుధైర్భాణః ॥ ౩॥ ఇతి॥.

అన్యత్రచ.

శ్లో॥ భారతీవృత్తిభూయిష్ఠం శౌర్యసౌభాగ్యసంస్తవైః । సూచ్యతే [illegible] శృంగారో ఖేటనిపుణోక్తినా ॥ ౧ ॥ కల్పితేనేతివృత్తేన ధూర్తచారిత్రవర్ణనం । ఏకాంకోముఖనిర్వాహః యత్రభాణస్ససంమతః ॥ ౨ ॥ ఇతి॥

అన్యత్రచ.

ఏకపాత్రప్రయోజ్యస్మిన్ కుర్యాదాకాశభాషితం । అన్యేనానుక్తమప్యన్యో వచశ్శ్రుత్వేవయద్వదేత్ ॥ ౧ ॥ ఇతికింభణసీత్యేతద్భవేదాకాశభాషితం। లాస్యాంగదశకం చాత్రయోజ్యంగేయపదాదికం ॥ ౨ ॥ ఇతి॥

సర్వరూపకేషుసామాన్యతః ప్రయోజ్యాఽప్రయోజ్యాని.

శ్లో॥ క్రోధప్రసాదశోకాః శాపోత్సర్గోథవిద్రవోద్వాహౌ । అద్భుతసంశ్రయదర్శనమంకే ప్రత్యక్షజాస్స్యుః ॥ యుద్ధంరాజ్యభ్రంశో మరణం నగరస్యరోధనంచైవ । ప్రత్యక్షాణితునవాంకే ప్రవేశకైస్సంవిధేయాని ॥ అన్యత్ర ॥ దూరాధ్వానంవధం యుద్ధం రాజ్యదేశాదివిప్లవం ! సంరో[illegible] భోజనంస్నానం సురతంచానులేపనం । అంబరగ్రహణాదీని ప్రత్యక్షాణినిర్దిశేత్ [illegible] రసంతో [illegible] విచ్ఛిన్నం తాంనయేత్ । రసంవానతి